గౌరవనీయులైన న్యాయమూర్తిశ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

ఎం.ఎ.సి.ఎం.ఎ. సంఖ్య.2029/2015

**తీర్పు:**

మోటార్ వెహికల్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యూనల్-కమ్-XI అదనపు జిల్లా జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ (క్లుప్తంగా) (ట్రిబ్యునల్) వారు తేదీ.05-01-2014.నాడు ఓ.పి.సంఖ్య.1074/2013లో జారీ చేసిన తీర్పు మరియు డిక్రీకి వ్యతిరేకముగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ టాన్స్ పోర్ట్ వారు ఈ అప్పీలును దాఖలు చేసిరి. దీనిలో క్లెయిమ్ మెంట్/ప్రతివాది పేరున, అతడికి రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు గానూ, ట్రిబ్యునల్ రూ.2,35,000/- నష్టపరిహారమును మంజూరు చేసిరి.

దీనిలో సూక్ష్మ అంశము ఇమిడి ఉన్నందున అసలు అప్పీలునే పరిష్కరించాలని ఇరువైపుల న్యాయవాదులు విన్నవించిరి.

అప్పీలుదారు తరపు, న్యాయవాది తన వాదనలో, ట్రిబ్యునల్ నష్టపరిహార పరిమాణము అను ఒకే ఒక్క అంశమును లేవనెత్తి, దానికి మాత్రమే సమాధానమిచ్చినది. కానీ, నేరములో వాడిన వాహనమును డ్రైవరు దుడుకు గానూ, నిర్లక్ష్యము గానూ, నడిపి నాడనే అంశమును తెలుపలేదు. కాబట్టి నష్టపరిహారము ఇచ్చుటకు అట్టి అంశము అత్యావశ్యకమైనదని తెలిపెను.

మరియొక వైపు, ప్రతివాది/క్లెయిమ్ మెంట్ తరపు న్యాయవాది తన వాదనలో, ఒకే ప్రమాదము గూర్చి, ఓ.పి.సంఖ్య.1073/2013మరియు ఓ.పి. సంఖ్య.1074/2013 అను రెండు క్లెయిమ్ పిటిషన్లు దాఖలు చేయబడేననియూ, ఓ.పి.సంఖ్య.1073/2013లో నేర వాహనమును డ్రైవరు దుడుకు గానూ, నిర్లక్ష్యము

గానూ, నడిపినాడని గుర్తించిరి. కానీ అజాగ్రత వలన, ఆ విషయము ప్రస్తుత ఓ.పి.సంఖ్య.1074/2013లో తెలుపలేదు.

ట్రిబ్యునల్ వారిచ్చిన తీర్పును జాగ్రత్తగా చదివినపుడు, దుడుకు మరియు నిర్లక్ష్యమైన డ్రైవింగ్ గూర్చిన ఏ అంశమును లేవనెత్తకుండానే, మొదటి మరియు మూడవ అంశమును తీర్మానించి, నష్టపరిహారమును ఇచ్చిరని తెలియుచున్నది. ఇంకా చెప్పాలంటే, ఓ.పి.సంఖ్య.1073 మరియు 1047/2013లో ఉమ్మడి సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టిరనీ, మరియు నేర వాహనమును డ్రైవర్ దుడుకు గానూ, నిర్లక్ష్యము గానూ నడిపి నాడా అనే అంశముపై ఓపి.సంఖ్య.1073/2013లో దానిని క్లెయిమ్ మెంట్ /క్లెయిమ్ మెంట్స్ కు అనుకూలముగా సమాధానము ఎక్కడ నిచ్చిరని సూచించలేదని తెలియుచున్నది. అదే విషయము దృష్ట్యా, వివాదాస్పద తీర్పు కొట్టి వేయదగినది. మరియు సరియైన అంశములు పొందు పర్చుటకును తీర్మానించుటకును కేసును తిరిగి పంపుట సముచితమైనది.

ఆ ప్రకారముగా అప్పీలు ఆమోదించబడెను. అప్పీలు రీత్యా, తీర్పు కొట్టివేయబడినది. మరియు కేసులో సరియైన అంశములను ఏర్పరచుటకును, చట్టరీత్యా తాజా పరిశీలన చేయుటకును, కేసును త్రిప్పిపంపడమైనది. ఈ కోర్టు ఉత్తర్వు నకలు అందిన తేదీ నుండి 2 వారాలు లోపు ట్రిబ్యునల్ ఓపి.సంఖ్య. 1074/2013ను పరిష్కరించవలెను.ఓ.పి.1074/2013లోని ఫలితమును బట్టియే, అప్పీలుదారు జమ చేసినది ఉండునని స్పష్టపరచబడెను.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

పర్యవసానంగా, తేదీ.01-10-2015 నాడు జారీ చేసిన తాత్కాలిక ఆపుదల (స్టే) ఉత్తర్వు ఇక అమలులో ఉండదు.

14 డిసెంబర్,2015

న్యాయమూర్తి ఎ.రాజశేఖర్ రెడ్డి